శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## నేడు మాజీ ఉపరాష్ట్రపతి రాక



**వెంకటాచలం ఏప్రిల్ 24 ప్రభాతవార్త** భారత మాజీ ఉపరాష్ట్రపతివెంకయ్యనాయడు మూడు రోజులు పాటు జిల్లాలో పర్యటించనున్నారు. మంగళవారం హైదారబాద్ నుంచి చార్మినార్ ఎక్స్ప్రెస్ లో నెల్లూరుకు రానున్నారు. వెంకటాచలంలోని సరస్వతినగర్ వద్ద ఉన్న అక్షర విద్యాలయంలో జరిగే వార్షిరోత్సవ కార్యక్రములో పాల్గొంటారు. 26న అత్మకూరులోని శ్రీధర్ గార్డెన్స్ జరిగే అత్మీయ సమ్మేళనంలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు బీఎస్ఆర్ సెంటర్‌లోని ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్యే బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి కాంస్య విగ్రహన్ని అవిష్కరిస్తారు. 27 న స్వర్ణభారత్ ట్రస్ట్‌లో బస చేసి అత్మీయ మిత్రులతో కలుస్తారు. 28న రైలు మార్గాన విజయవాడకు బయలుదేరుతారు.

## జెడ్పీలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలు



**నెల్లూరు అర్బన్, ఏప్రిల్24, ప్రభాతవార్త** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజాపరిషత్ మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1992లో 73వ రాజ్యాంగ సవరణ అమలులోకి వచ్చినరోజునే పంచాయతీరాజ్ దినోత్సవంగాజరుపుకుంటున్నామన్నారు. ఈ వ్యవస్థని స్థానిక స్వపరిపాలనా సంస్థల వ్యవస్థ, పంచాతీరాజ్ వ్యవస్థ అని కూడా పిలుస్తారన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో గ్రామాల అభివృద్ధికి ఆ గ్రామ ప్రజలే పాటు పడటానికి వీలు కల్పించారన్నారు. భారతదేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రం రాజస్థాన్‌కాగా, రెండోది ఆంధ్రప్రదేశ్ అన్నారు. అలాగే మన నెల్లూరు జిల్లాలోని 23గ్రామ పంచాయతీలకు జిల్లా స్థాయిలో అవార్డు రావడం అందులో నేను జడ్పిటిసిగా ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూ రు గ్రామపంచాయతీకి బెస్ట్ హెల్త్ పంచాయతీగా అవార్డు రావడం నాకు చాలా అనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో, జిల్లా ప్రజాపరిషత్ వైస్ చైర మ్మన్లు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

## భారీ ఉరుములు, మెరుపుల వర్షంతో వణికిన 'కావలి'





**కావలి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త** ఇటీవల కాలంలో ఎన్నడూ లేని విధంగా దాదాపు ఒకటిన్నర గంట పైబడి భారీ స్థాయిలో ఉరుముల, మెరుపుల శబ్దాలు, విపరీతమైన గాలులతో పడిన వర్షానికి కావలి వణికింది. ఆదివారం రాత్రి కురిసిన మెరుపుల, ఉరుముల వర్షానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో కొన్ని గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గడంతో చిమ్మచీకట్లలో కావలి మగ్గింది. కురిసిన భారీ వర్షానికి కావలి జాతీయ రహదారిపైన పలుకూడళ్ళలో మోకాళ్ళ లోతు నీళ్ల నిలిచిపోయాయి. ఒకవైపు చీకటి, మరో వైపు మోకాళ్ళ లోతు నీటితో వాహనాలు, ప్రజలు రాకపోకలు సాగించలేక నానా యాతనలు పడ్డారు. దీనికి తోడు జాతీయ రహదారిపై భారీ ఫ్లెక్స్‌లు రోడ్డు మీద పడిపోయాయి. ట్రాఫిక్ స్తంభించింది. వివిధ ప్రాంతాల్లోని వీధులలో చెట్లు విరిగిపోయి రోడ్ల మీద పడ్డాయి. రకరకాల వైర్లు తెగిపడ్డాయి. విద్యుత్ స్తంభాలు ఒరగిపోయాయి. మురికి కాలువలు పొంగిపొర్లి వర్షపు నీరులో కలిసిపోవడంతో దుర్గంధభూయిష్ట వాసనలు చుట్టుముట్టాయి. ఒక వైపు కరెంటు లేక గాలి ఆడక దోమల ఉధృతికి తట్టుకోలేక చిన్నపిల్లలు, వృద్ధులు తల్లడిల్లిపోయారు. కరెంటు ఎప్పుడు వస్తుందని ఆతృతతో విద్యుత్ శాఖకు ఫోన్లు చేసిన వారికి అందుబాటులో లేరన్న సమాచారం వినిపించడంతో భగవంతుడి మీద భారం వేసి రాత్రంతా జాగరణ చేశారు. అయితే ఎవరు మీద ఉరుములు పడతాయో అన్న భయానక వాతావరణం ఏర్పడటంతో ప్రజలు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని కాలంగడిపారు.

## కౌన్సిలింగ్‌కు గైర్హాజరైన వారి స్థానంలో మరో 14 మందికి అవకాశం

**నెల్లూరు, ఏప్రిల్24 ప్రభాతవార్త-విద్య** ఉన్నతాధికారుల ఆదేశాలో నెల 12న డిఎస్సీ-1998 బ్యాచ్ కు చెందిన 239మందికి కౌన్సిలింగ్ నిర్వహించటం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారిణి గంగా భవాని పేర్కొన్నారు. సోమవారం ఆమె ప్రభాతవార్తతో మాట్లాడారు. గతంలో నిర్వహించిన కౌన్సిలింగ్‌కు 14మంది అభ్యర్థులు గైర్హాజరైయ్యారన్నారు. వారిస్థానంలో మెరిట్ లిస్టులో తదుపరి వరుసలో ఉన్న మరో 14మందికి ఈనెల 27న తమ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించిన నియామక పత్రాలు అందజేయనున్నామని ఆమె తెలిపారు. సదురు అభ్యర్థులు వారి వారి ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తోపాటూ రూ.100 స్టాంప్ పేపర్‌పై అఫిడవిట్ ను తీసుకురావాలన్నారు. అఫిడవిట్‌లో పొందుపరచాల్సిన షరత్తులు తదితర అంశాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచామని అభ్యర్థులు దీనిని గమనించాలని కోరారు.

## మేయర్‌ను పరామర్శించిన గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర నేతలు



**నెల్లూరు కార్పొరేషన్, ఏప్రిల్24, ప్రభాతవార్త** నగర్ మేయర్ పోట్లూరి స్రవంతిని ఆమె నివాసంలో గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు సోమవారం పరామర్శించారు. అనంతరం భవిష్యత్తు కారా ్యచరణపై సుధీర్ఘ చర్చ, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్, జాతీయ ఎస్టీ కమిషన్‌కు విషయం తెలియజేయాలని పిలుపునిచ్చారు. సోమవారం నెల్లూరు నగరపాలక సంస్థలోని కౌన్సిల్లో జరిగిన సర్వసభ్య సమావేశంలో జరిగినటువంటి ఆమానుష చర్యను, మేయర్‌పై దాడి విషయాలపై సుదీర్ఘ చర్చలు చేశారు. ఆమెను పరామర్శించిన వారిలో గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సి. పెంచలయ్య, నేతలు సుబ్బారావు, ఉషా, తదితరులు పాల్గొన్నారు.

## స్పందనలో అర్జీలు స్వీకరించిన ఎస్పీ



**నెల్లూరుక్రైమ్, ఏప్రిల్24, ప్రభాతవార్త:** నగరంలోని జిల్లా పోలీస్‌కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమానికి అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికై క్యూకట్టారు. స్పందన కార్యక్రమంలో 85ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎస్.పి కె.తిరుమలేశ్వరరెడ్డి తెలిపారు. అనంతరం ఫిర్యాదుదారులందరికి భోజనవసతిని ఎండతీవ్రత నుండి కాపాడేందుకు వీలుగ మజ్జగను అందించారు. ఈసందర్భంగ తిరుమలేశ్వరరెడ్డి మాట్లాడుత ఆన్‌లైన్‌లో అధిక డబ్బులు వస్తాయని ప్రకటనలనుచూసి మోసపోవద్దని ప్రజలందరు జాగ్రత్తగ వుండాలని సూసించారు. కోర్టుకు హాజరుకాకుండ పెండింగ్‌లోవున్న సమన్లు, వారెంట్లను తక్షణం అమలుచేసి కేసుల విచారణలో అలసత్వం ప్రదర్శించే సిబ్బందిపట్ల కఠిన చర్యలకు ఆదేశాలు జారీచేశారు. చెడు వ్యసనాలకు బానిసై తల్లి, దండ్రులను కుటుంబ సభ్యులను నిర్లక్షంచేసే వారిని కౌన్సిలింగ్ ద్వారా చక్కదిద్దాలన్నారు. గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపట్ల అప్రమత్తంగా వుంటూ అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పాత నేరస్తుల కదలికలపై సమాచారాన్ని ఎప్పటికప్పుడు జిల్లా పోలీసు కార్యాలయానికి అందజేయాలని ఆయా సబ్‌డివిజన్ పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. స్పందనలో వచ్చే ఫిర్యాదులపట్ల అలసత్వం ప్రదర్శిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆన్‌లైన్ సైబర్ మోసాలు, మహిళలపై వేదింపులు లాంటి కేసులలో పురోగతి సాధించేందుకు ఆదునిక టెక్నాలజిని ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అడ్మిన్ ఎ.ఎస్.పి హిమవతి, క్రైమ్ అడిషనల్ ఎస్.పి ప్రసాద్, సబ్‌డివిజన్ పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే వైసీపీ అజెండా



**ముత్తుకూరు, ఏప్రిల్24, ప్రభాతవార్త** అభివృద్ధి సంక్షేమ వైసీపీ అజెండా అని వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ముత్తుకూరు మండలంలో మునునూరువారి పాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సా ధ్నిక సర్పంచ్ మునుకూరు జనార్ధన్‌రెడ్డి అలాగే మునుకూరు రవికుమార్‌రెడ్డి మంత్రికి ఘనస్వాగతం పలికారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం వైసీపీ లక్ష్యమని ఆయన అన్నారు. దేశంలోని ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి చేశారు. సంక్షేమాన్ని ప్రజల ముందుకు తీసుకువెళ్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ చారిత్రాత్మక అధ్యాయమ ఆయన తెలిపారు. సచివాలయ వ్యవస్థ వల్ల ప్రజా సమస్యలఆ గ్రామల పరిష్కరించే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

2024లో వైసీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా బ్రహ్మరథం పడుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డి, స్థానిక మునుకూరు సుధీర్‌రెడ్డి, వైసీపీ నాయకులు దువ్వూరు విశ్వమోహన్‌రెడ్డి, వేణు బాకా శేషారెడ్డి, ఈదురు రామ్మోహన్‌రెడ్డి, పుట్టయ్యగౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరణ



**నెల్లూరు అర్బన్, ఏప్రిల్24, ప్రభాతవార్త** కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో వచ్చిన ప్రజల సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ అన్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగిన స్పందన కార్యక్రమంలో నుడా వైస్ చైర్మన్ బాపిరెడ్డి, డిఆర్ఓ వెంకటనారాయణమ్మతో కలిసి విజ్ఞప్తులు స్వీకరించారు. పేద ప్రజలు ఎంతో దూరం నుండి తమ సమస్యల పరిష్కారం కోసం అధికారులు వద్దకు వస్తారని, అధికారులు మానవతా దృక్పథంతో సత్వరమే స్పందించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ సాంబశివరెడ్డి, డిఎంహెచ్ఓ పెంచలయ్య, సర్వే రికార్డుల ఏడి హనుమాన్ ప్రసాద్, డిప్యూటీ కమీషన్ ఆఫ్ లేబర్ వెంకటేశ్వర్లు, మెప్మా పీడీ రవీంద్ర పాల్గొన్నారు.

# గందరగోళంగా కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం





**నెల్లూరు కార్పొరేషన్, ఏప్రిల్24, ప్రభాతవార్త** నెల్లూరు కార్పొరేషన్ సర్వసభ సమావేశం జరిగిన తీరు గందరగోళాన్ని తలపించింది. గిరిజన మహిళ మేయర్‌ను ఇరుకునపెట్టి ఇబ్బంది కలిగించే విధంగా ఉద్దేశపూర్వకంగానే సర్వసభ్య సమావేశంలో కార్పొరేటర్ వ్యవహరించారని మేయర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. సోమవారం నెల్లూరు కారొ ్పరేషన్ సమావేశ మందిరంలో మేయర్ పొట్లూరు స్రవంతి అధ్యక్షతన సర్వసభ్య సమావేశంనిర్వహించారు. అందరూ ఊహించిన విధంగానే ఆరంభం నుంచే సమావేశంలో గందరగోళం నెలకొంది. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన సర్వసభ్య సమావేశం మేయర్ స్రవంతిని ఇబ్బంది పెట్టేందుకు టార్గెట్‌గా కొనసాగింది. 54మంది కార్పొరేటర్లు వైసిపి పార్టీకి చెందిన వారే అయినప్పటికీ ఇటీవల రాజకీయ పరిణామాల కారణంగా నాలుగు వర్గాలుగా విడిపోయారు. దీంతో వర్గపోరు తారాస్థాయికి చేరుకుంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డికి శుభాకంక్షలతో సభ ప్రారంభమైంది. ముందుగా 9వ అంశంగా ఉన ్న కోటమిట్ట షాదీ మంజిల్ ప్రైవేటీకరణపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. షాదీ మంజిల్‌ని పేదలకు అందుబాటులో ఉంచే విధంగా కౌన్సిల్‌లో తీర్మానం చేయాలని పలువురు కార్పొరేటర్లు కోరారు. ఒక కమిటీ వేసేందుకు మేయర్ స్రవంతి అంగీకరించి ఆ అంశాన్ని వాయిదా వేశారు. హెల్త్ అధికారి వెంకటరమణపై కౌన్సిల్‌లో పలువురు కార్పొరేటర్లు ఫిర్యాదు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్ ఫోటో విషయమై కార్పొరేటర్లు మేయర్ స్రవంతితో వాదనలకు దిగారు. మేయర్ స్రవంతి తాను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటం ఛాంబర్‌లో ఏర్పాటుకు వ్యతి రేకత చూపలేదని కార్పొరేటర్లకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ఉద్రిక్త పరిస్థితుల మధ్య సభను కొంత సమయం వాయిదా వేసి తన ఛాంబర్‌కు వెళ్లే ప్రయత్నం చేశారు. మహిళా కార్పొరేటర్ మొయిళ్ల గౌరీ, కార్పొరేటర్లు విజయభాస్కర్‌రెడ్డి, బొబ్బల శ్రీనివాస్‌యాదవ్ మేయర్‌ను నిలువరించే ప్రయత్నం చేశారు. మేయర్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. మహిళా పోలీసులు రక్షణ మధ్య మేయర్ తన ఛాంబర్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. తాను చెబుతున్నది వినకుండా గిరిజన మహిల మేయర్ అయిన తనపై కార్పొరేటర్లు ప్రవర్తించిన తీరు అవమానంగా భావించిన మేయర్ స్రవంతి కంటతడి పెట్టారు. కొంత విరామం అనంతరం సమావేశాన్ని కొనసాగించి ఈ బాధ్యతను నిర్వర్తించారు. సర్వసభ్య సమావేశంలో 95అంశాలకు గాను 93అంశాలకు కౌన్సిల్ ఆమోదం పొందింది. అనంతరం మేయర్ స్రవంతి తన పట్ల అనుచితంగా ప్రవర్తించిన ముగ్గురు కార్పొరేటర్లపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని నాలుగవ నగర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామన్నారు. అనంతరం చెత్తపన్నుపై కమిషనర్ వికాస్‌మర్మత్ వివరణ అనంతరం ముగ్గురు కార్పొరేటర్లు ఒక్కసారిగా గందరగోళాన్ని కొనసాగించారు. మేయర్ మద్దతుదారులు, డిప్యూటీ మేయర్లు ఇద్దరు మినహా మిగిలిన కార్పొరేటర్లు తమ నిరసన తెలిపారు. గందరగోళ పరిస్థితుల మధ్య మేయర్ 2అంశాలు మినహా మిగిలిన అన్ని అంశాలను అనుమతించినట్లు ప్రకటించి తన ఛాంబర్‌కు వెళ్లిపోయారు. అనంతరం తనపై అనుచితంగా ప్రవర్తించిన ముగ్గురు కార్పొరేటుర్లు మొయిళ్ల గౌరీ, మూలె విజయభాస్కర్‌రెడ్డి, బొబ్బల శ్రీనివాస్‌యాదవ్‌పై నాల్గవ నగర పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## కొందరు కార్పొరేటర్లు అసభ్యంగా ప్రవర్తించారని మేయర్ పోలీసులకు ఫిర్యాదు



**నెల్లూరుక్రైమ్, ఏప్రిల్24, ప్రభాతవార్త:** తనపై కొందరు కార్పొరేటర్లు దాడిచేసి అసభ్యంగా ప్రవర్తించారంటూ నెల్లూరు నగరమేయర్ పోట్లూరు శ్రవంతి నాలుగవ నగర పట్టణ పోలీసులకు ఫిర్యాదుచేశారు. రూరల్ శాసనసభ్యుడైన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి అనుచరులుగా ఉన్నానన్న ఏకైక కారణంతోనే గిరిజన మహిళనైన తనను నిండు సభలోనే చీరనులాగే ప్రయత్నం చేశారని మేయర్ పోట్లూరి శ్రవంతి తెలిపారు.

సోమవారం రోజు కౌన్సిల్ సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికే ఏదొక కారణంతో సభను జరగకుండా వుండేందుకు జగన్‌మోహన్‌రెడ్డి ఫోటోను కారణంగా చూపి ఇంతగొడవ చేశారని పేర్కొన్నారు.

తనపై దాడికి యత్నించి అసభ్యంగా ప్రవర్తించిన కార్పోరేటర్లు బొబ్బల శ్రీనివాసయాదవ్, మూలే విజయభాస్కర్‌రెడ్డి, మొయిళ్ళ గౌరిలపై కేసు నమోదుచేసి తనకు న్యాయం చేయాలని పోలీసులను కోరారు. నగర ప్రధమ మహిళ అయిన తనకే ఇటువంటి పరిస్తితులు ఎదురైతే ప్రజలకు ఎటువంటి న్యాయంచేయాలో తనకు పాలుపోవడంలేదని వాపోయారు. గిరిజనులంటే అంత అలుసా అని విచారం వ్యక్తంచేశారు. మేయర్‌వెంట కార్పొరేటర్లు జ్యోతిప్రియ, అరవ వాణి తదితరులు పాల్గొన్నారు.

# రానున్నది పాల విప్లవం



**కోవూరు, ఏప్రిల్ 24ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ లో అమలు చేస్తున్న వినూత్న పథకాల ద్వారా పాల ఉత్పత్తి ఘననీయంగా పెరిగేందుకు అవకాశం ఏర్పడిందని రాష్ట్ర పశుగణాభివృద్ధి సంఘం ముఖ్య కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరులోని డీఎల్‌డీఏ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ పెయ్యదూడల పథకం ద్వారా పాల విప్లవం రానుందన్నారు. అదేవిధంగా పిండ మార్పిడి వధానం ద్వారా కూడా ఘననీయంగా మేలుజాతి పశువుల ఉత్పత్తి పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇటీవల కాలంలో జాతీయ పెయ్యదూడల పథకం ద్వారా ప్రతి వంద పశువుల్లో 50 పెయ్య దూడలు ఉత్పత్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జూలై నాటికి లక్ష పెయ్యదూడలు ఉత్పత్తి అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. చింతలదేవిలోని కామధేను ప్రాజెక్టులో పిండ మారినపడి విధానానికి ల్యాబ్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వారా మేలుజాతి పశువుల ఉత్పత్తికి దోహదం అవుతుందన్నారు. ఈ పిండ మార్పిడి విధానాన్ని రాష్ట్రంలోని ప్రకాశం, గుంటూరు, విశాఖపట్నంలో కూడా అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అధిక పాల చారలు కలిగిన గేదెలు ఉతనపత్తి అయ్యేందుకు ఈ పిండ మార్పిడి విధానం దోహదపడుతుందన్నారు. ఏప్రిల్ నుంచి జూలై వరకు కృత్రిమ గర్భధారణను పాడి రైతులకు ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో ఈ కృత్రిమ గర్భధారణకు రైతుల నుంచి 40 రూపాయలు తీసుకోవడం జరిగేదని, ప్రస్తుతం ఈ నాలుగు నెలల పాటు ఉచితంగా అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు మాట్లాడుతూ జిల్లాలోని పాడి రైతులు ఈ జాతీయ పెయ్యదూడల పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో పాడి రైతులకు 131 మెట్రిక్ టన్నుల పశుగ్రాసాన్ని అందించేలా చర్యలు తీసుకుటున్నామన్నారు. జిల్లాలోని ఆర్బీకేల ద్వారా పాడి రైతులకు కావాల్సిన సలహాలు, సూచనలిచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర పశు గణాభివృద్ధి సంఘంవిజయ్‌కుమార్, డీఎల్‌డీఏ కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ సోమయ్యలు ఉన్నారు.

## జిల్లాస్థాయిలో బూదవాడ పంచాయతీకి ఉత్తమ అవార్డు



**మర్రిపాడు, ఏప్రిల్24ప్రభాతవార్త:** సోమవారం పంచాయతీరాజ్ దినోత్స వం సందర్భంగా మండలంలోని బూదవాడ పంచాయతీకి నెల్లూరుజిల్లా స్థాయిలో స్వయం సమృద్ధి ఉన్న మౌళిక సదుపాయాలు గల పంచాయతీగా బూదవాడ పంచాయతీకి అవార్డు వచ్చిందన్నారు. జిల్లాపరిషత్ ఛైర్మెన్ ఆనం అరుణమ్మ , డిపిఒ చేతలమీదుగా బూదవాడ సర్పంచ్ మంచాల హరిబాబు , పంచాయతీ కార్యదర్శి లెనిన్ ఈ అవార్డును అందుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి, వైసిపి నాయకులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, సోషల్‌మీడియా మెంబర్ ఓంకారం శివసాయకుమార్ రాజు, వార్డు మెంబర్లు దేవసాని మాధవ్‌రెడ్డి, ఏసుతోక వెంకటయ్య, చింతగుంట రామకృష్ణారెడ్డి , రామయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**మర్రిపాడు, ఏప్రిల్24ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర , జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన మర్రిపాడు మండలానికి చెందిన ఉపాధ్యాయినీ , ఉపాధ్యాయులు మాధవి, ప్రమీల, మనోరమ, దావూద్‌లను ఘనంగా సత్కరించారు . ఈసందర్భంగా ఆయా పాఠశాలల అభివృద్ధికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పంచాయతీరాజ్‌దినోత్స వేడుకలు



**వింజమూరు, ఏప్రిల్24ప్రభాతవార్త:** వింజమూరు ఎంపిడిఒ కార్యాలయంలో ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్స వేడుకలను ఎంపిడిఒ ప్రసన్నకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ముందుగా మహాత్మాగాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలోని 9పంచాయతీల సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతరాజ్యాంగం యొక్క 73వ సవరణ ఏప్రిల్ 24నుండి అమలులోకి వచ్చిందన్నారు. ఈ సవరణ వలన అట్టడుగు వర్గాల అధికారాలు వికేంద్రీకరించబడ్డాయన్నారు. అందుకే ఈరోజును పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ జాతీయ పంచాయతీరాజ్ దినోత్స వంగా జరుపుకుంటున్నారన్నారు. సుపరిపాలన కోసం పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర ్పడిందన్నారు. గాంధీజీకన్న కలలు నిజం చేయాలంటే ప్రతి పంచాయతీ ఒక చిన్న గణతంత్ర రాజ్యం కావాలన్నారు. ఈకార్యక్రమంలో ఊటుకూరు సర్పంచ్ రొద్దా వెంగమ్మ, బుక్కాపురం సర్పంచ్ రసూల్, జనార్ధనపురం సర్పంచ్ రమణారెడ్డి, కాటేపల్లి సర్పంచ్ విజయలక్ష్మి , ఊటుకూరు, బుక్కాపురం, జనార్ధనపురం, కాటేపల్లి కార్యదర్శులు పెంచలయ్య, విజయమ్మ, భారతి, ప్రసన్నకుమారి, గుండెమడకల షరీఫ్, రావిపాడు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**వింజమూరు మేజర్ గ్రామ పంచాయతీ కార్యాయంలో** సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్స వం సందర్భంగా సర్పంచ్ నల్లగొండ్ల స ృజన , ఉపసర్పంచ్ మిడదాల జయలక్ష్మి ల ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ దినోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మాగాంధీ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ దినోత్స వాన్ని పురస్కరించుకొని సుపరిపాలన కోసం పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వం చేపట్టే వివిధ పథకాలను ప్రజలకు చేరువచేసే దిశగా పంచాయతీ స్థాయిలో సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు, వార్డు మెంబర్లు ప్రధాన భూమిక పోషించి అభివృద్ధిలో పాల్గొంటే పంచాయతీ దినదినాభివృద్ధి చెందుతుందనా న్నరు. ఈకార్యక్రమంలో కార్యదర్శి శీనయ్య, జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, ఎం.రాజారెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో ఆదర్శపంచాయతీగా చాకలికొండ

**వింజమూరు, ఏప్రిల్23ప్రభాతవార్త:** వింజమూరు మండలం చాకలికొండ పంచాయతీ జిల్లా స్థాయిలో ఆదర్శపంచాయతీగా ఎంపికైందని ఎంపిడిఒ ప్రసన్నకుమారి తెలిపారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్స వం సందర్భంగా నెల్లూరులోని జిల్లాపరిషత్ కార్యాలయంలో చాకలికొండ సర్పంచ్ సుబ్బలక్ష్మికుమారి, కార్యదర్శి శ్రీనివాసులురెడ్డిలు జిల్లాపరిషత్ ఛైర్మెన్ ఎ.అరుణమ్మ, సిఇఒ చిరంజీవి చేతులమీదుగా అవార్డు అందుకున్నారన్నారు .ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు సంపూర్ణంగా అమలు చేసిన పంచాయతీగా పంచాయతీ సిబ్బంది నిరంతర కృషి వలన ఈ ప్రశంసలు అందుకున్నారన్నారు.

## వింజమూరు వైసిపి నేతలతో మెట్టుకూరు ఆత్మీయ కలయిక

**వింజమూరు, ఏప్రిల్23ప్రభాతవార్త:** వింజమూరు వైసిపి నేతలను రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మెన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, వైసిపి మాజీ మండల



కన్వీనర్ గువ్వల కృష్ణారెడ్డి, ఇతర నేతలను కలిశారు. అనంతరం యర్రబల్లిపాళెంలోని నిమ్మకాయల కృష్ణారెడ్డి, గోపిరెడ్డి నివాసాలకు వెళ్ళి కలిశారు. జగనన్న నువ్వే మానమ్మకం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటిస్తూ నేతలతో పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరుతున్నారు .ఈకార్యక్రమంలో వైసిపి మండల మాజీ కన్వీనర్లు పల్లాల కొండారెడ్డి, మలిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు తాటిచెట్ల కాలేషా, నాయకులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, బసిరెడ్డి జయంతిరెడ్డి, పల్లాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలకు అవార్డుల ప్రధానం



**అనంతసాగరం, ఏప్రిల్24ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్స వం సందర్భంగా ఎంపిడిఒ మధుసూధన్‌రావ్ ఆధ్వర్యంలో మండల స్థాయి అవార్డుల ప్రధానోత్స వాన్ని నిర్వహించారు. మండలంలోని 25గ్రామ పంచాయతీలకు గాను 9 కేటగిరీల్లో 15పంచాయతీలను ఉత్తమ గ్రామ పంచాయతీలుగా అవార్డులు దక్కించుకున్నాయి. ముస్తాపురం గ్రామ పంచాయతీ 5అవార్డులు, పికెపాడు, కొత్తపల్లి మూడు, రెండు, సోమశిల, గౌరవరం , పాతదేవరాయపల్లి, ఒక్క అవార్డు అనంతసాగరం, ఉప్పలపాడు,, వెంగంపల్లి, బెడుసుపల్లి, ఇసుకపల్లి గ్రామపంచాయతీలు అందుకున్నాయి . ఈపంచాయతీ అవార్డుల్లో 50శాతం మహిళా సర్పంచ్‌లు ఉన్న పంచాయతీలు. ఈకార్యక్రమంలో విస్తరణాధికారి ప్రసాద్, సర్పంచ్‌లు, , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అల్లూరులో పంచాయతీరాజ్ దినోత్సవం

**అల్లూరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త** అల్లూరులో పంచాయతీరాజ్ దినోత్స వాన్ని ఎంపిడివో కార్యాలయంలో సోమవారం ఎంపిడివో శ్రీదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులను, పంచాయతీ కార్యదర్శులను సన్మానించి అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారిణి మృదుల, ఇవోపిఆర్‌డి పెంచల వీరేంద్ర, కార్యాలయ సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ పంచాయతీ సర్పంచ్‌లకు సన్మానం

**చేజర్ల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త**చేజర్ల మండలంలో పంచాయతీల నిర్వహణలో మంచి ప్రతిభ కనపరచిన సర్పంచ్‌లను ఎంపిపి బాలిరెడ్డి రమాదేవి ఆధ్వర్యంలో సన్మానకార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీరాజ్ దినోత్స వం సందర్భంగా మండలంలో ఉత్తమ ప్రతిభకనపరచిన పంచాయతీ సర్పంచ్‌లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎంపిడిఒ ఎస్.విజయలలిత, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పంచాయితీరాజ్ దినోత్సవం



**కలిగిరి, ఏప్రేల్24, ప్రభాతవార్త;**జాతీయ పంచాయితీరాజ్ దినోత్స వాన్ని కలిగిరి మండలంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. జాతీయ పంచాయితీరాజ్ దినోత్స వాన్ని పురస్కరించుకొని యంపిడిఓ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీజీ చిత్రపటానికి మండలాధ్యక్షురాలు మెట్టుకూరి శిరీషారెడ్డి , జడ్పీటీసి పాలూరి మాల్యాద్రిరెడ్డిలు పూలమాలలు వేసి అంజలి ఘటించరు. అనంతరం మండలో మొదటి, రెండవ, మూడవ అవార్డులు సాధించిన పంచాయితీలకు యంపిపి చేతులమీదుగా అవార్డులు అందజేశారు. ఈసందర్భంగా యంపిపిశిరీషారెడ్డి మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం గాంధీ మార్గం సాధించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. గాంధీచూసిన మార్గం జగన్ నడుస్తున్న మార్గం ప్రజలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. జడ్పీటిసి పాలూరి మాల్యాద్రిరెడ్డి మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని పంచాయితీ భలోపేతానికి జగనన ఎంతో కృషిచేస్తున్నారన్నారు. యంపిడిఓ కళాదర్‌రావు, ఇతర అధికారులు, యంపిటీసి సభ్యులు, సర్పంచిలు పాల్గొన్నాను.

## జిల్లా స్థాయిలో జువ్వలదిన్నె పంచాయతీకి అవార్డు



**బిట్రగుంట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** జాతీయ పంచాయతీరాజ్ దినోత్స వం సందర్భంగా జిల్లా స్థాయిలో మండలంలోని జువ్వలదిన్నె పంచాయతీ ఉత్తమ పంచాయతీగా ఎంపికైనట్లు ఎంపిడివో ఆర్.గోవిందరావు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి జహీర్‌ని జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆనం అరుణమ్మ, సిఇవో చిరంజీవి, బోగోలు జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన సమక్షంలో సత్కరించడం పట్ల ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉత్తమ అవార్డు పొందిన పంచాయతీ కార్యదర్శిని మండలంలోని పంచాయతీ, సచివాలయ కార్యదర్శులు, పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు.

## శనగ రైతును ఆదుకోండి

**కలిగిరి, ఏప్రేల్24, ప్రభాతవార్త;** అకాల వర్షాలతో నష్టపోయిన శనగ రైతును ప్రభుత్వం వెంటనే ఆదుకోవాని బారతీయ జనతాపార్టీ కలిగిరి మండల అధ్యక్షులు కల్లూరి చంద్రమౌళికోరారు. ఈసందర్భంగా సోమవారం విలేఖర్లతో మాట్లాడుతూ ఆరంతకాలం కష్టపడి శనగ పండించిన రైతుకు అకాల వర్షంతో శనగపంట తడిసి గింజరంగు మారిందన్నారు. దీనితో పెట్టుబడులుకూడా రాక రైతు అల్లాడుతున్నారన్నారు. ఇదేవిషయం గతంలో సంభందిత మంత్రినికలిసి బిజెపి తరపున రైతును ఆదుకోవాలని విన్న వించడం జరిగిందన్నారు. అయినా ప్రభుత్వంకానీ, అధికారులుకానీ రైతును ఆదుకోలేదన్నారు. రంగుమారిన శనగలు కొనేవారులేక రైతులు ఇబ్బందలు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు మద్దతుదర కల్పించి శనగరైతును ఆదుకోవాలన్నారు. రాష్ట్రకౌన్సిల్ సబ్యులు నందనవనం ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అంకమ్మతల్లి ఆలయ పున:నిర్మాణానికి భారీ విరాళం

**కందుకూరు, ఏప్రిల్24, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ అంకమ్మతల్లి ఆలయ పున:నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి పర్యవేక్షణలో ఆలయ రూపురేఖలు మారనున్నాయి. ఇందులో భాగంగా సోమవారం నిర్మాణపనుల కోసం భక్తులు వేలాది రూపాయలు ఎమ్మెల్యే



మానుగుంట మహీధర్‌రెడ్డి సమక్షంలో అందజేశారు. సింగరాయకొండకు చెందిన పాశం శ్రీనివాసరావు కుటుంబసభ్యులు 25,116లు, ఒరుగంటి మునలయ్య ఇంటి సభ్యులు 25,116లు ఆ కుటుంబానికి చెందిన పలువురు అమ్మవారి సువర్ణ యంత్రానికి మరో 6,116లను అందజేశారు. గుర్రం వెంకటేశ్వర్లు కుమారులు 25,116లతో పాటు సువర్ణ యంత్రానికి మరో 6,116లను అందించారు. వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి సమక్షంలో అభివృద్ధి కమిటీ సభ్యులకు ఈ విరాళాన్ని అందజేయడం జరిగింది. మాదాల మాల్యాద్రి, ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి, సర్పంచ్ ఆవుల మాధవరావు, విరాళం అందజేసిన సభ్యులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ

**కందుకూరు, ఏప్రిల్24, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో చిరువ్యాపారుల కోసం నెల్లూరు టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ తోపుడుబండ్లను అందజేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం రాజేష్ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. గుడ్లూరు మండలం పోట్లూరు గ్రామానికి చెందిన పులిపాటి రాధకు వ్యాపారం చేయడానికి తోపుడు బండిని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఉమ్మడిపోలు కోటేశ్వరరావు, కాకు వేణు, మువ్వా మల్లికార్జున్, పొడపాటి శ్రీను, సంఘా రామూర్తి, బత్తిన వెంకటేశ్వర్లు, నలమోతు శ్రీహరి, పిన్నంరాజు ప్రభాకర్, గోరంట్ల బ్రహ్మయ్య, గంగవరపు బ్రహ్మయ్య, బత్తిన వెంకయ్య తదితరులు ఉన్నారు.

## శ్రీవెంకటేశ్వర కాలేజీ విద్యార్థులు, ఎన్టీఆర్ కాలనీలో స్వచ్ఛభారత్

**కొడవలూరు ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెంలోని శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ దత్తత గ్రామమైన ఎన్టీఆర్ ఎసీ, ఎస్టీ కాలనీలో ఏడురోజుల పాటు అనగా సోమవారం నుండి ఆదివారం వరకు ఎన్ఎస్ఎస్ యూనిట్ వారి ప్రత్యేక క్యాంప్ కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు



సోమవారం 50 మంది వాలంటీర్ల కాలనీలోని ప్రధమిక పాఠశాల ఆవరణ పరిసరాలు మరియు కాలనీలోని వీధుల్లోగల చిత్తుకాగితాలను తొలిగించి శుభ్రం చేయడంతో పాటు కాలనీ వాసులకు పరిసరాల శుభ్రతపై వాలంటీర్లుకు అవగాహన కలుగచేశారని కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ పి. కుమార్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా పాఠశాలకు సమీపంలో సిమెంట్ వరలతో చెత్తకుండి ఏర్పాటు చేశారని తెలిపారు. అంతేగాక ప్రభుత్వ పథకాల పంపిణి తదితర అంశాలపై కాలనీ వాసుల నుండి విద్యార్థులు సమాచారం సేకరించారని వారు తెలిపారు. రెండోవరోజున కాలనీలో బ్లీచింగ్‌తో శానిటైజేషన్ జరుగుతుందని ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు డాక్టర్ టి. సుబ్రహ్మణ్యం, డి. రమణ, అధ్యాపకురాలు ఎస్‌డి మౌసిన మరియు ఎన్టీఆర్ కాలనీ ప్రధమిక పాఠశాల ప్రధానోపధ్యాయులు విజయ లక్ష్మీ, ఉపాధ్యాయులు సుబ్బారావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లకు అవార్డులు



**మర్రిపాడు, ఏప్రిల్24ప్రభాతవార్త:** మండలంలోని బూదవాడ, ఇర్లపా డు, నందవరం, చిలక పాడు, చిన్నమాచనూరు ,డిసి పల్లి, అల్లం పాడు, పల్లవోలు పంచాయతీలకు జాతీయ పంచా యతీరాజ్ దినోత్స వం సంద ర్భంగా గ్రామ పంచాయ తీ విభాగంలో మండల స్థాయిలో ఉత్తమ పంచాయతీ పురస్కారం లభించింది. ఈసందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ పి.మస్తాన్‌ఖాన్ సర్పం చ్‌లను, పంచాయతీ కార్యదర్శులు ప్రశంసాపత్రాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

**మనుబోలు, ఏప్రేల్24, ప్రభాతవార్త:**మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ఘనంగ జాతీయ పంచాయతీరాజ్ దినోత్స వాన్ని జరుపుకున్నారు. ఎం.పిపి గుండాల వజ్రమ్మ అద్యక్షతన పంచాయతీరాజ్ దినోత్స వం జరిగింది. ముందుగ జాతిపిత మహాత్మాగాంది, డాక్టర్ బి.ఆర్ ఆంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్బంగ పెద్ద కేక్‌ను కట్‌చేసి సర్పంచులకు, ఎం.పి.టి.సిలు, పంచాయతి కార్యదర్శులకు పంచిపెట్టారు. ఇ.ఒ.పి.ఆర్.డిడాక్టర్ పుట్టా.రమణయ్య పంచాయతీరాజ్ వ్యవస్థ ఎలాఏర్పడింది విపులంగ వివరించాడు. అనంతరం సర్పంచ్‌లు కంచి పద్మమ్మ, ఏడుకొండలు, సుధాకర్, ఆవుల వెంకటరమణయ్య, ఉగ్గముడి శశిరెడ్డి, తూపిలి వెంకటరమణయ్య, సునీల్‌కుమార్, పంచాయతి కార్యదర్శులు సోని, అనిత, రాజేశ్వరి, మంజులలను శాలువాలు కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎం.పి.డి.ఒ గండవరం వెంకటేశ్వర్లు, వైస్ ప్రసిడెంట్ తిక్కవరపు వెంకటరమణారెడ్డి, మనుబోలు ఇ.ఒ ఆత్మకూరు వెంకటరమణయ్య, ఎం.పి.టి.సిలు గుమ్మడి వెంకటసుబ్బయ్య, దువ్వూరు రాజేశ్వరి, పంచాయతి కార్యదర్శులు కృష్ణవేణి, విమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ పీటర్, సెయింట్ జోసెఫ్ స్కూల్స్ మూయొద్దు



**నెల్లూరు అర్బన్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** రెండుసార్లు గెలిచిన సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పేద విద్యార్థుల చదువును గాలికి వదిలేసి, తల్లిదండ్రులు ఎవరైనా కలెక్టరేట్ వద్దకు వెళ్తే మీ సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని తమ స్థానికి నాయకులతో బెదిరించడం సిగ్గుచేటని గునుకుల కిషోర్ అన్నారు. మా పిల్లల విద్యాకాల రాయొద్దు అంటూ తల్లిండ్రులతో కలిసి జనసేన పార్టీజిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఉపాధ్యక్షులు సుధీర్ బద్దెపూడి కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. కలెక్టర్‌అందుబాటులో లేకపోవడంతో ఆర్డీవోకి వినతిపత్రం ఇచ్చారు. డిఇవో పిలిచి 800మందికి అల్టర్నేట్‌గా అడ్మిషన్ ఇప్పించగలరా స్కూళ్లు ఎలా మూస్తారు అని డిఆర్ఓ ప్రశ్నించి దీనిని పరిశీలించి తగిన చర్యలకు ఆదేశాలుఇచ్చారు. ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతూ సెయింట్ పీటర్స్ హైస్కూల్ నందు 220మంది, సెయింట్ జోసెఫ్స్ బాయ్స్ ఎలిమెంటరీ స్కూల్ నందు 160మంది, సెయింట్ జోసెఫ్స్ గర్ల్స్ ఎలిమెంటరీ స్కూల్ నందు 226మంది 160మంది, ఎలిమెంటరీ స్కూల్ నందు 226మంది, సెయింట్ జోసెఫ్ స్ హైస్కూల్ నందు 366మంది మొత్తం దాదాపు 900మంది విద్యార్థులు చదువుతున్నారు. రెండుసార్లు గెలిచిన సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పేద విద్యార్థుల చదువును గాలికి వదిలేసి, తల్లిదండ్రులు ఎవరైనా కలెక్టరేట్ వద్దకు వెళ్తేమీ పథకాలు రద్దు చేస్తామని తమ స్థానిక నాయకులతో బెదిరించడం సిగ్గుచేటు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులతోపాటు గునుకుల కిషోర్, సుధీర్ బద్దిపూడి, ఉమాదేవి, అశోక్, ఖలీల్, ప్రసన్న, మౌనిష్, వర, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## షాది మంజీల్ ప్రైవేటుకరణపై స్పందనలో వినతిపత్రం



**నెల్లూరు అర్బన్, ఏప్రిల్24, ప్రభాతవార్త:** నగర కార్పొరేషన్ పరిధిలో ఉన్న షాది మంజీల్ ప్రైవేటుకరణ విషయంపై నెల్లూరు కలెక్టరేట్లో ఉన్న తిక్కన ప్రాంగణంలో స్పందన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులందరూ కలెక్టర్‌ను కలవడం జరిగింది. ఈ మేరకు టిడిపి ప్రభుత్వ హయాంలో నెల్లూరు నగర కార్పొరేషన్ పరధిలో ఉన్న 43వ డివిజన్‌లో కోటమిట్ట ప్రాంతంలో ఉన్న పాత షాదిమంజీల్ ప్రస్తుతం జరుగుతున్న పెళ్ళిలకు ఆ షాదీ మంజిల్ సరిపోనందును అప్పటిపురపాలక శాఖామంత్రిగా పొంగురు నారాయణ మేయర్‌గా అబ్దుల్ అజీజ్ నూడ ఛైర్మన్‌గా, కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర ంయలో పాతషాదీ తొలగించి ఎనిమిది కోట్ల వ్యయంతో నూతన షాది మంజిల్ నిర్మించాలని గతటిడిపి ప్రభుత్వంలో పనులు ప్రారంభించడం జరిగింది. గోప్పవాళ్ళ పెళ్లిళ్లకు ఏమాత్రం తగ్గకుండా పేదల పెళ్లిచేసుకోవాలని ఒక మంచి ఆలోచనతో షాదీమంజిల్ నిర్మించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ షాదీమంజిల్ ప్రారంభదశలో ఉండగా బుకింగ్ నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో కాకుండా గుత్తేదారుల చేతులకు వెళ్లేందుకు ఈరోజు నెల్లూరు నగర కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో అజెండాగా తయారుచేసి ఈ రోజు ఆమోదం కొరకుపెట్టడం జరిగింది. ఈ అజెండాను రద్దు చేసి పూర్తిగా నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలో ఆన్లైన్ విధానంలో జరిగితే తప్ప పేదలకు న్యాయం జరగదు అనేది మా వాదన, నెల్లూరు నగరశాసనసభ్యులు అనిల్‌కుమార్ యాదవ్‌నువ్వు కూర్చున్న కుర్చి నాలుగు కాళ్లలో ఒక కాలు మైనారిటీలది ఈ రోజు నీ చేతులు ఆ కాలును నేవ విరగొట్టేపరిస్థితి వచ్చింది కాబట్టి కిందపడిపోయి నీ నడుము విరిగిపోయే పరిస్థితి తొందరలోనే ఉందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా, రాష్ట్ర మైనారిటీ నాయకులు మైనుదిన్ హయాత్ భాషా, ఆసీఫ్, పాషా, సాబీర్‌ఖాన్, ఆశ్లం రసూల్, సుభాన్, సత్తార్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం



**నెల్లూరు అర్బన్, ఏ ప్రిల్24, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలో జెండా వీధి కోటమిట్టలో పేద ముస్లింల మైనారిటీల కోసం నూతనంగా నిర్మించిన షాదీమంజిల్ లీజు టెంబర్ను 24-04-23తేదిన జరగబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఆమోదాన్ని వ్యతిరేకిస్తూ జేఏసిఆధ్వ ర్యంలో నెల్లూరు కలెక్టర్ కార్యాలంలోని తిక్కన ప్రాంగణంలో ఉదం 10గంటలకు పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. పేద ముస్లింలకు షాదీమంజిల్ అందుబాటు లోకి రాకుండా చేస్తున్న కుట్రను అడ్డుకున్నారు. ఒకవేళ ఆమోదంపొందితే పేద ముస్లింలు షాదీ మంజిల్ కోసం లక్ష రూపాయలు కట్టవలసే పరిస్థితి చూఐడాల్సి వస్తుంది. గత ప్రభుత్వ హయాంలో 43వ డివిజన్‌లో జెండా వీధి కోటమిట్ట ప్రాంతంలో ఉన్న పాతషాదీ మంజిల్ ఉన్న ప్రస్తుతం జరుగుతున్న పెళ్లిళ్లకు షాదీమంజిల్ సరిపోనందున అప్పటి ప్రభుత్వం పాతషాదీ మంజిల్‌ను తొలగించి8కోట్ల వ్యయంతో నూతన షాదీమంజిల్‌ను నిర్మించాలని గత ప్రభుత్వ హయాంలో పనులు ప్రారంభించడంజరిగిందన్నారు. షాదీ మంజిల్‌ను గుత్తేదారులు బారి నుండి కాపాడి సామాన్య, మద్యతరగతి కుటుంబాలకు అందుబాటులో తీసుకురావాలని అలాగే ఆన్లైన్ విధానంలో ఈ షాదీ మంజిల్ బుకింగ్ జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ జియాఉల్‌హక్, రాష్ట్ర అధ్యక్షులు ముస్లిం ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్, జేఏసి నాయకులు, ముస్లింమైనారిటీలు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



**కొండాపురం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** కొండాపురం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిపి బొడ్డు అనూరాధ ఆధ్వర్య ంలో ఎవో శేషసాయి అధ్యక్షతన జాతీయ పంచా యతీరాజ్ దినోత్స వం ఘనంగా జరిగింది. ముందుగా ఎంపిపి బొడ్డు అనూరాధ మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమా లలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎవో శేషసాయి మాట్లాడుతూ పంచాయతీరాజ్ అంటే గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు సర్పంచ్‌ల హక్కులు, పంచాయతీ అభివృద్ధికి చట్టం చేయబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## టౌన్‌ప్లానింగ్ అక్రమాలపై హౌస్ కమిటీ వేయాలి



**నెల్లూరు కార్పొరేషన్, ఏప్రిల్24, ప్రభాతవార్త:** తమ విధులలో భాగంగా ప్రజలకు సేవనందించాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సిబ్బంది అవినీతికిపాల్పడుతున్నారని హౌస్ కమిటీని నియమించి అడ్డుకట్ట వేయాలని నెల్లూరు నగరపాలక సంస్థ కోఆప్షన్ మెంబర్‌నూనె మల్లికార్జున యాదవ్ మేయర్‌ను కోరారు. సోమవారం జరిగిన నగర కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలోభాగంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూనె మల్లికార్జునయాదవ్ మాట్లాడుతూ టౌన్‌ప్లానింగ్ అధికారులపై పలు విమర్శలతో ఆరోపించారు. ఇష్టానుసారంగా నిర్మాణాలను అనుమతులు ఇవ్వడంపై భవిష్యత్తులోసమస్యలు వస్తాయని తెలిపారు. అక్రమ కట్టడాలు క్రమబద్ధీకరణ పేరుతో కోట్ల రూపాయల దోపిడీ జరుగుతోందన్నఆరోపణలు ఉన్నాయ న్నారు. విచారణ చేపట్టాలని కౌన్సిల్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లామని తెలిపారు. నియమ నిబంధనలకు విరుద్ధంగా అపార్ట్మెంట్లను నిర్మిస్తున్నారన్నారు. రోడ్లను ఆక్రమించి ర్యాంపులు, మెట్లు కడుతున్నా రన్నారు. నడిరోడ్లో ట్రీ గార్డ్ వేస్తు న్నారని అడ్డుకోవాల్సి న అవసరం ఉందన్నారు. పారిశుధ్యం అధ్వానంగా ఉందనిదోమల బెడద ఎక్కువైందన్నారు. ఎంపీ రూరల్ వైసీపీ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్, నెల్లూరును అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని అందుకు అనుగుణంగా అధికారులు సహకరించాలని కోరారు.

## షాది మంజిల్ లీజుకు వ్యతిరేకంగా వినతిపత్రం



**నెల్లూరు కార్పొరేషన్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని కొటమిట్ట ప్రాంతంలో కార్పొరేషన్ వారు నూతనంగా నిర్మించిన షాది మంజిల్‌ను సోమవారం కౌన్సిల్‌లో జరిగనున్న సర్వసభ్య సమావేశంలో అజెండాలోని 9వ అంశము లీజుకు ఇచ్చే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ సోమవారం ఉదయం అవాజ్ కమిటీ ఆధ్వర ్యంలో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ వికాస్ మర్మత్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాది మంజిల్ నిర్వహణకు పూర్తిగా కార్పొరేషన్ వారేనిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవాజ్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ రఫీ, జిలా కార్యదర్శి రషీద్, జిల్లాకమిటీ సభ్యులు షేక్.అన్సర్, బాషా, రియాజ్, సయ్యద్ రవూఫ్, సయ్యద్ సర్దార్ అహ్మద , షేక్.చాన్‌భాషా, అవాజ్‌నగర్ అధ్యక్షులు షేక్.ఫయాజ్ రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు నజీర్, మీరా తదితరులు పాల్గొన్నారు.

## దళితులను కించపరిస్తే సహించం



**బుచ్చి ఏప్రిల్ 25 ప్రభాతవార్త** దళితులను కించపరిచేవిధంగా తెలుగుదేశం నాయకులు పోలంరెడ్డి దినేష్‌రెడ్డి మాట్లాడడం సరికాదని బుచ్చి టౌన్ ఎస్సిసెల్ అద్యక్షులు బట్టా విల్సన్ అన్నారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు దళితనాయకుడు,డిసిఎంఎస్ చైర్మన్ వీరిచల పతిరావును కుక్కతో పోలుస్తు మాట్లాడడం సబబుకాదని హితవు పలికా రు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు కట్టుబడి వుంటామంటు చెప్పుకునే టిడిపి నాయకులకు దళితలను హేళనగా మాటా ్లడే సమయంలో ఆయన గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. పోలంరెడ్డి దినేష్‌రెడ్డి దళితులమీదు గౌరవం ఉంటే బే షరత్తుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దినేష్‌రెడ్డి క్షమాపణ చెప్పకపోతే ఆందోళనకు సిద్దపడుతామని హెచ్చరించారు.

## మలేరియా అవగాహనపై ర్యాలీ




**బిట్రగుంట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త** బోగోలు మండలం కోవూరుపల్లి పిహెచ్‌సి పరిధిలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిహెచ్‌ఇవో కృష్ణారెడ్డి మాట్లాడుతూ మలేరియా వ్యాధి ఎలా వస్తుంది, దాని లక్షణాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స ప్రాధాన్యత, ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డ్రైడే ప్రాముఖ్యత వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ మేరి, హెల్త్ సూపర్‌వైజర్లు ఇలియాస్, శివపార్వతి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పొదలకూరులో ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ




**పొదలకూరు ఏప్రిల్ 25 ప్రభాతవార్త** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పొదలకూరు మండల వైద్యాధికారి రమేష్ ఆద్వర్యంలో స్దానిక గేట్ సెంటర్ నుండి అవగాహన ర్యాలీ నిర వ్హించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతు సర్ రోనాల్డ్ రాస్ అనే శా స్త్రవేత్త దోమల వలన మలేరియా వ్యాపిస్తుందని మొదటి సారి కనుకున్నారని చెప్పారు.ఏప్రిల్ 25 న ప్రపంచ మలేరియా దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.మలేరియా బారిన పడకుండా ఉండాలంటే దోమతెరలు తప్పకుండా వాడాలని,పరిసరాల పరిశుభ్రత పాటించాలని చెప్పారు.ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని అన్నారు. ఇండ్లలో ఐదురోజులు మించి నీరు నిల్వ వుంచరాదని అన్నారు.ఈకార్యక్రమంలో మలేరియా విభాగం సబ్‌యూనిట్ అధికారి ఆంజనేయవర్మ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆదిలక్ష్మి, ఆరోగ్య విస్తరణాధికారి రవికుమార్, శ్రీనివాసులు,ఆరోగ్య పర్యవేక్షకులు రమణమ్మ, ఆరోగ్య సహాయకురాలు రాధా కుమారి, సాని శివప్రసాద్, కామాక్షమ్మ,ముని రాధిక,జ్యోతి, సచివాలయం ఎఎన్ఎంలు,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగంలో ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ




**సంగం ఏప్రిల్ 25 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలో ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించారు.పిహెచ్‌సి నుండి బస్టాండ్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిమా మాట్లాడుతు మలేరియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి.ప్రతి ఒక్కరు దోమతెరలు వాడలా,పరిసరాల పరిశుభ్రత పాటించాలి ప్రతి శుక్రవాం ఫ్రైడే డ్రైడేగా పాటించాలని ఆమె సూచించారు.సూపర్‌వైజర్లు జలీల్ అహ్మద్,వసంత,మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ ఖాదర్‌భాషా, ఎఎన్ఎంలు,ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి



**సైదాపురం ఏప్రిల్ 25 ప్రభాతవార్త** మండలంలోని గ్రామాలలో నిర్మాణం జరుగుతున్న సచివాలయం,రైతు భరోసా కేంద్రం,ఆరోగ్యకేంద్రం, అలాగే నాడు-నేడు పథకం ద్వారా పాఠశాల భవననిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఎంపిడిఒ ఎం .వెంకటేశ్వర్లు సూచించారు.మండల పరిధిలోని గులించర్ల గ్రామంలో నాడు-నేడు ద్వారా అంగన్‌వాడీ కేంద్రం మరమ్మత్తుల పనులు అలాగే కృష్ణారెడ్డిపల్లిలోని సచివాలయం ఆర్‌బికె ఆరోగ్యకేంద్రం నిర్మాణం పనులను మంగళవారం పంచాయితీరాజ్ డి.ఇ ఏడు కొండలతో కలిసి పరిశీలించారు. అనంతరం గులంచర్ల గ్రామంలో నేడు జరగనున్న గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సచివాలయం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు.వారి వెంట ఏఇఇ పిఆర్ దయాళ్, ఇంజనీరింగ్ అసిసె ంట్లుఉన్నారు.

## బుచ్చిలో 45 వ బ్రాహ్మణ సామూహిక ఉపనయనాలు



**బుచ్చి ఏప్రిల్ 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం బ్రహ్మణ సేవా సంఘం ఆద్వర్యంలో 45వ సామూహిక ఉపనయనాలు స్దానిక శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకరాచార్యుల మఠంలో నిర్వహించారు. ఆదిశంకరాచార్యుల జయంతిని పురస్కరించుకొని గత 44 సంవత్సరాలుగా సామూహిక ఉచిత ఉపనయనాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.దాదాపు 125 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన బ్రహ్మణ సంఘం శంకరాచార్యులు మఠం గత 44 ఏళ్ళుగా ఉపనయనాలు చేయించుకున్న వారు సమాజంలో ఉన్నతస్దాయి ఉద్యోగాలు, పదవులలో స్వామి వారి కృఫ కటాక్షాలతో ఉన్నారని నిర్వాహకులు తెలిపారు. ఈనెల 25 వ తేది నుండి 27 వ తేది వరకు మూడు రోజులుపాటు జరిగే ఈకార్యక్రమంలో భాగంగా మొదటి రోజు బ్రాహ్మణ బందువులు పెద్దఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న బ్రహ్మణసంఘం పెద్దలు మాటేటి రత్న ప్రసాద్ ,పిరాట్ల రాజ్‌కుమార్, గుడ్లూరు ఫణికుమార్,గుడ్లూరు సురేష్,తోరాహత్తుల పరమేశ్వరయ్య,కుల్లూరు రఘునాదరావు, వేలమూరి బాలు,నవులూరు నరహరి గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఆర్‌లో అథ్లెటిక్ మీట్



**బిట్రగుంట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం అథ్లెటిక్ మీట్ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్.రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కావలి డిఎస్పీ వెంకట రమణ హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలకు కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం బాలురకు రన్నింగ్ రేస్, షాట్‌పుట్, జావలెన్ త్రో, డిస్కస్ త్రో, బాలికలకు త్రోబాల్ వంటి ఈవెంట్లను ఆయన ప్రారంభించారు. అంతకుముందు క్రీడా మైదానంలో క్రీడా పతాకాన్ని ఎగురవేశారు.విజేతలకు ఈ నెల 28వ తేదిన స్పోర్ట్స్ డే సందర్భంగా బహుమతులు అందజేస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎవో ఆర్.వి.రమణారెడ్డి, బిట్రగుంట ఇన్‌చార్జ్ ఎస్ఐ ఆదిలక్ష్మి, వివిధ విభాగాలధిపతులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ప్రభుత్వం చేయూత



**సైదాపురం ఏప్రిల్ 25 ప్రభాతవార్త** మండలంలోని చీకవోలు గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న గురకల ఆనంద్ అనారోగ్య కారణం వలన ఆదివారం మృతి చెందాడు దీంతో ప్రభుత్వం అందజేస్తున్న వైఎస్ఆర్ బీమా పథకం కింద తక్షణ సహాయ నిమిత్తం తొలివిడతగా మృతిని బార్య అయిన గురకల ఈశ్వరమ్మకు రాపూరు వ్యవసాయ మార్కెట్ కమీటి డైరక్టర్ దాసరిరాజు శంకర్‌రాజు, పంచాయితీ కార్యదర్శి చంద్రమోహన్ 10 వేలు నగదును మంగళవారం అందించారు.వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ రసూల్,వాలింటర్ వెంకటేష్ తదితరులున్నారు.

## గుడి, బడి మధ్య వైన్ షాపుని ఏర్పాటు చేయవద్దు



**బిట్రగుంట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీలోని ముస్లిం వీధిలో వున్న ప్రభుత్వ మద్యం దుకాణాన్ని విశ్వనాథరావుపేట పంచాయతీలోని మఠం సమీపంలోని కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేయవద్దని మంగళవారం ప్రజాసంఘాలు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ ప్రాంతంలో బ్రహ్మంగారి మఠంతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో వుందని మహిళలు ఉదయాన్నే వాకింగ్ వెళ్తుంటారని ఇటువంటి చోట్ల ఈ వైన్ షాపు ఏర్పాటు చేస్తే అనర్దాలు చోటుచేసుకుంటాయని వారు పేర్కొంటున్నారు. తక్షణమే ఈ ప్రతిపాదనను సంబంధిత శాఖ అధికారులు గుర్తించి ఉపసంహరించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ గండూరు మంజులకు కూడా వినతి పత్రం సమర్పించారు.ఈ నిరసన కార్యక్రమంలో బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎస్.కె.నూరుద్దీన్, జైభీమ్ అంబేద్కర్ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల రవిచంద్ర, మానవ హక్కుల పరిరక్షణ సమితి ప్రకాశం జిల్లా అధ్యక్షులు దాసరి సునీల్, కె.శ్రీనివాసులు, అహ్మద్, నవీద్, బొంతా సుధీర్, తిరుపతి, సాగర్, పైడా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొండబిట్రగుంటలో రామానుజా జయంతి

**బిట్రగుంట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం శ్రీ రామానుజా జయంతి ఉత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, ఆరాధన, పల్లకీ సేవ వంటి కార్యక్రమాల్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌పై అవగాహన ర్యాలీ



**కావలి రూరల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త** కావలి మండలం కొత్తపల్లి గ్రామంలో మంగళవారం కెఎపి(ఖరీఫ్ యాక్షన్ ప్లాన్) 2023-24 సంవత్సరము అమలు చేయు కార్యక్రమంపై కావలి మండల ఎపిసిఎన్ఎఫ్ ప్రాజెక్టు సిబ్బంది కళావతి, పున్నారావు, గౌస్‌జాన్, శ్రీహరి, శ్రీను, రమేష్, మాధవ్, పురుషోత్తం, లక్ష్మి, నాగేంద్ర, మాల్యాద్రి, ప్రభాకర్‌లు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి రైతు తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయం చేసే విధంగా ప్రతి మహిళా సంఘం, గ్రామ సంఘముల వారీగా తీర్మానం చేసి గత ఏడాది చేసిన రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం జరిగిందని ఇంకా చేయకుండా మిగిలిన రైతులు ఎంత మంది వున్నారని చూసుకొని గత ఏడాది చేసిన రైతులు, కొత్త వారికి కూడా ఖచ్చితంగా ఈ ఖరీఫ్ సీజన్ యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరుగుతుందని అదే విధంగా ప్రతి రైతు ఈ ఖరీఫ్ సీజన్‌లో 30 రకాల నవధాన్యాలు చల్లుకోవాలని తెలియజేశారు. ఈ ర్యాలీలో రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండాపురంలో ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ




**కొండాపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా స్థానిక ఆసుపత్రి నుండి బస్టాండ్ వరకు పిహెచ్‌సి వైద్యాధికారి నసురుద్దీన్ ఆధ్వర్యంలో మలేరియాపై అవగాహన ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి నసురుద్దీన్ మాట్లాడుతూ వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రజలకు వివరించారు. ముఖ్యంగా పరిరక్షణ శుభ్రత వాటి యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ ర్యాలీలో ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వై.ఎస్.ఆర్ భీమ నగదు అందజేత

**వరికుంటపాడు, ఏప్రేల్25, ప్రభాతవార్త:** మండలంలోని తూర్పుబోయమడుగుల గ్రామానికి చెందిన సూరిపోగు శ్యామ్‌ప్రసాద్ అనారోగ్యంతో మృతిచెందడంతో ఆయన కుటుంబానికి ప్రభుత్వంనుండి వచ్చే వై.ఎస్.ఆర్‌భీమా 10వేల రూపాయలను వెల్ఫేర్ అసిస్టెంటు బాలగంగులు మంగళవారం మృతుడి కుటుంబసభ్యులకు అందజేశారు.ఈకార్యక్రమంలో వై.సి.పినాయకులు ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## విధులలో నిర్లక్ష్యంవహిస్తే చర్యలు తప్పవు



వరికుంటపాడు,ఏప్రేల్25,ప్రభాతవార్త:సచివాలయ సిబ్బంది విధులలో నిర్లక్షంవహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు అన్నారు.మంగళవారం మండలంలోని తూర్పుబోయమడుగుల గ్రామ సచివాలయాన్ని ఎం.పి.డి.ఒ ఆకస్మికంగ తనిఖీచేసి పలురికార్డులను పరిశీలించారు.పరిశీలనా సమయంలో సర్వేయర్,వి.ఆర్.ఒ విధులలో లేకపోవడం గుర్తించిని ఆయన అసహనాన్ని వ్యక్తంచేశారు.ప్రతివక్కరు తప్పకుండ సమయానికి విధులకు హాజరై మూమెంట్ రిజిస్టర్‌లో నమోదుచేసిన తర్వాతే ఫీల్డ్‌వర్కులకు వెళ్ళాలని తెలిపారు.ఈకార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంటు ఉప్పుటూరి బాలగంగులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 27న సంజీవని ఆరోగ్యరధం ప్రారంభం



**వరికుంటపాడు,ఏప్రేల్25,ప్రభాతవార్త:** అనేక సేవాకార్యక్రమాలతో ప్రజల సమస్యల పరిష్కారంలో ముందంజలో నిలుస్తూ పుట్టినగడ్డ తపన తీర్చుకోవాలన్న తపనతో సేవలందిస్తున్న ఎన్.ఆర్.ఐ కాకార్ల సురేష్ ట్రస్టుద్వార మరో సేవకు శ్రీకారంచుడుతు సంజీవని ఆరోగ్యరదాన్ని ఈనెల27న గురువారం తన స్వంతగడ్డ అయినఎర్రంరెడ్డిపల్లి గ్రామంనుండి సంజీవనీ వైద్య సేవలు అందించడం జరుగుతుందని ట్రస్టు చైర్మన్ కాకర్ల సురేష్ అన్నారు.ఈకార్యక్రమానికి ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు,కంభం విజయరామిరెడ్డి,మాజీ జట్.పి చైర్మన్ చెంచల్‌బాబు యాదవ్ హాజరు కానున్నారని కావున నియోజకవర్గలోని తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పూజాసామగ్రి పంపిణి




**వరికుంటపాడు,ఏప్రేల్25,ప్రభాతవార్త:** సనాతన ఫౌండేషన్ ఆద్వర్యంలో ఎర్రంరెడ్డిపల్లి గ్రామంలో సీతా రాముల ఆలయం,చెన్నకేశవస్వామి ఆలయానికి పూజాసామ గ్రిని పంపిణీచేశారు.ఈకార్యక్రమానికి ఫౌండేషన్ సభ్యులు కె.వి రంగారావు,మేకపాటి మాల్యాద్రినాయుడు,ఫౌండేషన్ మండల అధ్యక్షుడు ఎర్రగుంట్ల చెన్న కృష్ణయ్యలు పంపిణీచేశారు.సనాతనఫౌండేషన్ ఆద్వర్యంలో దేవాలయాలకు ప్రతినెల పూజాసామగ్రిని అందజేస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో ఉదయగిరి మండల సనాతనఫౌండేషన్ అధ్యక్షులు పందిళ్ళ తిరుపతయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణాలు వేగవంతం అయ్యేందుకు సహకరించాలి



**కోవూరు, ఏప్రిల్ 25ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు పేదలకు ఇల్లు పథకంలో భాగంగా జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు పొందిన లబ్దిదారులు నిర్మాణాలు వేగవంతం అయ్యేందుకు సహకరించలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ, చెర్లో గాంధీ సంఘం జగనన్న లేఅవుట్‌లో సోమవారం ఆయన లబ్దిదారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. పొదుపు గ్రూపులో సభ్యులుగా ఉన్న వారికి ఇళ్లు మంజూరైతే గ్రూపుల ద్వారా వారికి 30 వేల వరకు రుణం అందించే అవకాశం ఉంటుంద న్నారు. ఈ అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి ఏఈ వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## అటానమస్ ప్రథమ బీటెక్ మొదటి బ్యాచ్ ఫలితాలు విడుదల




**కోవూరు, ఏప్రిల్ 25ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో అటానమస్ హోదా పొందిన తర్వాత తొలిసారిగా ప్రథమ బీటెక్ మొదటి సెమిస్టర్ ఫలితాలను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూ వైస్ చాన్సలర్ డాక్టర్ పి. సుభాష్ మాట్లాడుతూ గీతాంజలి కళాశాల స్వయం ప్రతిపత్తి హోదా సాధించడం అభినందనీయమన్నారు. అత్యున్నతమైన సాంకేతిక విద్యా ప్రమాణాలు నెలకొల్పుతూ గుణాత్మకమైన ఇంజనీరింగ్ విద్యను సమాజంలో వివిద ఆర్థిక నేపథ్యాల నుంచి వచ్చిన విద్యార్థులకు అందిస్తూ కళాశాల ప్రగతి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో ఈ విద్యాసంస్థ రాష్ట్ర స్థాయిలో ఒక ప్రతిష్టాత్మక సంస్థగా తయారు కావాలని ఆకాంక్షించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ తమ కళాశాల దశాబ్దాలకు పైగా అనేక సవాళ్లు అధిగమిసూత జాతీయ స్థాయిలో న్యాక్, ఎన్‌బీఏ గురినతంపులు సాధించి అదే రీతిలో అటానమస్ హోదా కూడా కైవసం చేసుకుని ఉన్నత విద్యాప్రమాణాలను నెలకొల్పుతూ ముందుకు సాగుతుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ ఉత్తమ నాణ్యతా ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, సాంకేతిక విద్యకు అనువైన వాతావరణం తమ కళాశాలలో ప్రత్యేకంగా ఉందన్నారు. కళాశాల సంయుకనత కార్యదర్శి పి. శ్రీనివాసులురెడ్డి, కోశాధికారి వై. విజయ శంకర్‌రెడ్డి, కళాశాల డీన్ డాక్టర్ టీఎల్‌వీఎల్ఎన్ కుమార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్. శ్రీధర్, తదితరులు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, ఏప్రిల్ 25ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీవీరాం జనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం పర్వదినాన్ని పురస్క రించుకుని ఆలయంలో స్వా మి వారికి ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో మంగ ళవారం ప్రాత:కాలమునే స్వామి వారికి అభిషేకం, ఆకుపూజ, కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా చేప ట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రుత్వికులు నందకుమార్ స్వామి, తదితరులు ఉన్నారు.

## మాకు రక్షణ కల్పించాలని పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట

**కొండాపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త** మా తల్లిదండ్రుల నుండి మాకు రక్షణ కల్పించాలని ఒక ప్రేమ జంట మంగళవారం కొండాపురం పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొండాపురం మండలం కొమ్మి పంచాయతీ రామానుజపురం గ్రామానికి చెందిన ఉదయగిరి, మల్లికలు గత ఐదు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారని తెలిపారు. వీరిద్దరు వేర్వేరు కులానికి చెందిన వారు అని తెలిపారు. దీంతో వారి తల్లిదండ్రులు పెళ్లికి ఒప్పుకోకపోవడంతో మంగళవారం ఉదయం బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద వివాహం చేసుకున్నారని తెలిపారు. ఇటువంటి పరిస్థితులలో మాకు రక్షణ కల్పించాలని కొండాపురం ఎస్ఐ ఖాజావలిని కోరారని తెలిపారు.

## ఏపీఎల్‌డీఏ చైర్మన్‌కు ఘన సన్మానం



**కోవూరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** రాష్ట్ర పశుగణాభివృదిన సంఘం చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన విజయ్‌కుమార్‌ను సోమవారం కోవూరులోని కొత్తూరులో ఉన్న డీఎల్‌డీఏ కార్యాలయంలో జిల్లాలోని పలువురు పశుసంవర్ధక శాఖ ఏడీలు డాక్టర్ మాధవీలత, డాక్టర్ మురళీకృష్ణారెడ్డి, డాక్టర్ జయచంద్రులు, శాలువా, బొకేలతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. రాష్ట్ర పశుగణాభివృద్ధి సం ఘం ముఖ్య కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు, పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సురేష్, డీఎల్‌డీఏ కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ సోమయ్య, డీఎల్‌డీఏ డైరెక్టర్లు మల్లికార్జున్‌రావు, రమణయ్య తదితరులు ఉన్నారు.

## పెయ్యదూడల ఉత్పత్తికి రైతులు సహకరించాలి



**కోవూరు, ఏప్రిల్ 24ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ పెయ్య దూడల పథకాన్ని పాడి రైతు లు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ గొల్లపల్లి విజ య్ కుమార్ తెలిపారు. కోవూరులోని కొత్తూరు గ్రామంలో ఉన్న డీఎల్‌డీఏ కార్యాలయంలో సోమవారం ఈ పథకం కింద డబ్బులు చెల్లించి పెయ్యదూడలు పుట్టని పాడి రైతులకు తిరిగి చెక్కులు రూపంలో నగదును చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న పాడి పరిశ్రమను ఘననీయంగా అభివృద్ధి చేసేందుకే ప్రభుత్వం ఇటువంటి మంచి ఫథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రెండుసార్లు పెయ్యదూడలు పుట్టకపోతే రైతు చెల్లించిన 500 రూపాయలు నగదు తిరిగి రైతుకు చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా పాడి రైతులు ఇటువంటి మంచి అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం 108 అంబులెన్స్‌ను పశువుల సంరక్షణకు గానూ 1962 సేవలను ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ నంబర్‌కు కాల్ చేస్తే రైతు ముంగిటకే వచ్చి పశువులకు సంబంధించి అవసరమైన సేవలను అందిస్తారన్నారు. అదేవిధంగా ఏప్రిల్ నెల నుంచి జూలై నెల వరకు కృత్రిమ గర్భధారణకు సంబంధించిన ఏఈలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని 35 నుంచి 45 వరకు పశువులను ఎంపిక చేసుకుని కేవలం పెయ్య దూడలను పుట్టించేలా కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. తద్వారా పాడి విప్లవం చేకూరి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ఆర్‌బీకేలో ఉన్న పశు సంవర్ధక శాఖ సహాయకుల ద్వారా పాడి రైతులు వారికి కావలసిన సూచనలు సలహాలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎల్‌డీఏ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సురేష్, డీఎల్‌డీఏ కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ సోమయ్య,పశుసంవర్ధక శాఖ ఏడీలు డాక్టర్ మాధవీలత, డాక్టర్ మురళీకృష్ణారెడ్డి, డాక్టర్ జయచంద్ర డీఎల్‌డీఏ డైరెక్టర్లు మల్లికార్జున్‌రావు, రమణయ్య, తదితరులు ఉన్నారు.

## పూజ్య బాపూజీ కన్న కలలు ఈ ప్రభుత్వంలో అమలు



**కోవూరు, ఏప్రిల్ 24ప్రభాతవార్త :** మహాత్ముడు కన్న కలలను పూర్తిస్థాయిలో సాకారం చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్ బాబురెడ్డి అన్నారు. కోవూ రులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సంద ర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు పూర్తిస్థా యిలో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే ప్రజలచేత ఎన్నుకోబడిన పంచాయతీ పాలకవర్గాలు గ్రామా ల అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ప్రజలకు అవసరమైన నిత్యావసరాలపై పంచాయతీలు దృష్టి పెట్టాలన్నారు. ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాక మునుపు గ్రామ పంచాయతీల్లో ఆశించిన మేర అభివృద్ధి లేదన్నారు. ప్రజల ముంగిటికే గ్రామ సచివలయ వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. గతంలో ఏ పని కావా లన్నా ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగేవారని, ఈ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఆ పరిస్థితి తప్పిందన్నారు. మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి మాట్లాడుతూ పూజ్య బాపూజీ డాక్టర్ అంబేద్కర్ కన్న కలలను సాకారం చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసిం హులురెడ్డి, తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపసీడీవో శ్రీహరి, ఈవోపీఆర్డీ కల్పనలు ప్రసగించారు. అంతకు ముందు మహనీయులు పూజ్య బాపూజీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పోలంరెడ్డి దినేష్‌రెడ్డికి సవాల్ విసిరిన వీరి చలపతిరావు



**కొడవలూరు ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** టీడీపీ కోవూరునియోజకవరగం ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డికి డీసీఎమ్మెస్ వీరి చలపతిరావు సవాల్ విసిరారు. కొడవలూరు మండలంలోని నార్త్‌రాజుపాలెం సెంటర్‌లో సోమవారం నెల్లూరు డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు విలేకరులతో మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గురించి ఆవాస్తవ వ్యాఖ్యలు చేస్తున్న కొడవలూరు మండల టీడీపీ నాయకులును వైఖరి ఖడించే దిశగా 23వతేది ఆదివారం ఉదయం విలేకర్ల సమావేశంలో మాట్లాడటం జరిగిం దని తెలిపారు. నీదిరాజుపాలెం, నాది రాజుపాలెం నీకు దమ్ముంటే...రాజుపాలెంలో 14 వార్డులు ఉన్నాయి. ఏవార్డు కావాలో కోరుకో... దమ్ముంటే గేచి చూపించు అప్పుడు ఒప్పుకుంటా నీవు ఎమ్మెల్యేగా గెలుస్తావని పోలంరెడ్డి దినేష్‌రెడ్డికి సవాల్ విసిరారు. రాజకీయంలో కనీసం వార్డు మెంబరుగా గెలవని నీవు, ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డిని విమర్శిస్తావా అని ఎద్దేవా చేశారు. మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎంపిపి గాలి జ్యోతి, సర్పంచ్ బొచ్చు సుప్రియ, మండల వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో ఉత్తమ పంచాయితీగా పంగిలి



**రాపూరు,ఏప్రిల్24ప్రభాతవార్త** జాతియ పంచాయితీరాజ్ దినో త్స వం సందర్భంగా రాపూరు మండలంలోని పంగిలి గ్రామ పంచాయితీని ఉత్తమ పం చాయితీని ఎంపిక చేశారు. ఈ మేరకు సోమవారం నెల్లూరు లోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జాతియ పంచాయితీ రాజ్ దినోత్స వం సందర్భంగా మహిళా స్నేహక పూర్వక గ్రామ పంచాయితీ విభగంలో ఉత్తమ పంచాయితీగా ఎంపికచేసి గ్రామ సర్పంచ్ కూకాటి లక్ష్మీ దేవమ్మ, గ్రామ కార్యదర్శి కుమార స్వామిలకు జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆనం అరుణమ్మ,సిఇఒ చిరంజీవి,జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ చిగురుపాటి ప్రసన్నలు వారికి శాలువా కప్పి, పూల మాల వేసి ఘనంగాసత్కరించారు. అనంతరం అవర్డుకు ఎంపికైన ధృవికర పత్రాన్ని ఆందజేశారు. ఈ సందర్భంగా తమ పంచాయితీజిల్లా స్థాయిలో ఎంపిక జరిగేందుకు గ్రామ అభివృద్ధికి సహకారం అందజేసిన దివంగత రాపూరు యంపీపీ చెన్నుబాలకృష్ణా రెడ్డి అందించిన చేయుత తాము ఎప్పటికి మరువలేమని సర్పంచ్ కూకాటీ లక్ష్మీదేవమ్మ, ఆమె భర్త మండల వైసిపి నాయకుడు కూకాటీ పెంచలయ్యలు తెలిపారు.

## పుట్టపర్తి సాయిబాబాకు ఘన నివాళి

**నెల్లూరుటౌన్,ఏప్రేల్24,ప్రభాతవార్త:**శ్రీపుట్టపర్తి సాయిబాబ 12వ వర్ధంతిని పురష్కరించుకొని ఆయన చిత్రపటాకి పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించారు నెల్లూరు నగరంలోని శ్రీరామరాజు చారిటబుల్‌ట్రస్ట్ కార్యాలయంలో సోమవారం భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.ఈసందర్భంగ ట్రస్ట్ చైర్మన్ శ్రీరామరాజు మాట్లాడుతు కులాలకు మతాలకు అతీతంగ నిలచి కోట్లాదిమంది భక్తులకు ఆధ్యాత్మిక గురువు శ్రీపుట్టపర్తి సాయిబాబ నిలిచారని అన్నారుబాబ చిన్నవయస్సులోనే ఎన్నో అద్భుతాలుచేసి అపరమోధావిగ సేవాభావం కలిగిని వ్యక్తిగ గుర్తింపు పొందారని పేర్కొన్నారు.ట్రస్టు సెక్రటరి కె.మురళీమోహన్‌రాజు మాట్లాడుతు అపరమేదావి అయిన బాబాకు నాట్యంలో సంగీతం,లో రచనలో, మంచి పట్టువుందన్నారు.స్వయంగ పాటలు,పద్యాలు రచించి భక్తులకు వినిపించి ఆకర్షితులయ్యారని అన్నారు. ఈకార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వెన్నపూస మల్లారెడ్డి,దండు ధర్మారెడ్డి,చల్లా వెంకటరాముడు,రాజారెడ్డి,అల్లూరి రాజేష్‌రాజు,శ్రీకాంత్,ప్రసాద్,జి.వి మహేందర్‌రెడ్డి అదిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సోషల్‌ఆడిట్‌పై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ



**మర్రిపాడు,ఏప్రిల్24ప్రభాతవార్త:** పాఠశాలల్లో సామాజిక తనిఖీపై మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యా యులకు మర్రిపాడు ఉన్నతపాఠశాలలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల విద్యా శాఖాధికారి మాలకొండరావ్ ఆదేశాల మేరకు డివిజనల్ రీసోర్స్ పర్సన్ షేక్ ఇస్మాయిల్ పాఠశాలల్లో సామా జిక తనిఖీ ఉద్దేశాన్ని, ఆవశ్యకతను, విధివిధానాలను సమగ్రంగా తెలిపారు. ఇదిఆర్థికపరమైన ఆడిట్ కాద ని, పాఠశాల పనితీరుకు సంబంధించిన ఆడిట్ మాత్రమేనని, పాఠశాలల పనితీరు మూల్యాంకనాన్ని తల్లిదండ్రుల కమిటీ సమక్షంలో స్కూల్ పరఫామెన్స్ ఎవాల్యుయేషన్ టూల్ అనే యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుందన్నా రు. ఎమ్మార్జీ రాజేంద్రకుమార్, మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానో పాధ్యాయులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులకు ప్రాణహాని వుంది - ప్రాణ రక్షణ కల్పించండి



**బుచ్చి ఏప్రిల్ 24 ప్రభాతవార్త** టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కరకట్ట మల్లికార్జున ఇంటిపై దాడి జరిగినా పోలీసులు పట్టించుకోలేదని కోవూరు నియోజకవర్గం ఇన్‌చార్జి టిడిపి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విమర్శిం చారు. బుచ్చిరెడ్డిపాళెం సిఐ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతు రాజుపాళెంలో వీరి చలపతిరావు అసభ్య పదజాలంతో ఇష్టానుసారంగా మాట్లాడడం వెనుక కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఉన్నారని ఆయన ఆరోపించారు. రాజుపాళెంలో వీరిచలపతి మాట్లాడిన విధంగా మేము మాట్లాడలేక కాదని మాకు సంస్కారం ఉందని అన్నారు. రాజుపాళెంలో గొడవలకు కారణం కోవూరు శాసనస భ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అని వారు తెలి పారు. జిల్లా ఎస్‌పిని కలిసి రాజుపాళెం విషయం తెలియజేశామని వారు సానుకూలంగా స్పందించారని అన్నారు.రాజుపాళెంలో పోలీసులు,సిఆర్‌పి జవాన్లు పికిటింగ్ ఏర్పాటు చేసిన కరకట్ట మల్లికార్జున ఇంటిపైన దాడి చేసి ఆటోను ధ్వంసం చేసి,వాటర్‌ప్లాంట్ ధ్వంసం చేశారని ఆరోపించారు. వైసిపి వారు దాడులు చేశారని ఆయన ఆరోపించారు. వారం రోజులలో చర్యలు తీసుకోకుంటే తెలుగుదేశం నాయకులు కూడా తగిన విధంగా స్పందిస్తారని అన్నారు. జిల్లా టిడిపి నాయకులు నెల్లూరు ప్రభా ర్‌రెడ్డి, మం డల పార్టీనాయకులు ఎం.వి శేషయ్య, ఇందుకూ రుపేట నాయకులు వీరేంద్ర, కావలి వెంకటేశ్వర్లు ,కొడ వలూరు నాయకులు మదన్‌మోహన్, బత్తల హరికృష్ణా,తాళ్ల నరసింహస్వామి,బండ్ల కొండయ్య,వింజం మహేష్ నా యుడు,వల్లూరు శ్రీనివాసులు, మైనార్టీనాయకులు అక్తర్ పలువురు టిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్ల స్థలాలకు బియంఆర్ సొంత నిధులతో భూమి అందజేత



**అల్లూరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు జగనన్న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న జగనన్న కాలనీలకు తన స్వగ్రామమైన ఇస్కపల్లిలో 8 ఎకరాల 5 సెంట్ల భూమిని ఇల్లు లేని పేదలకు అందజేసేందుకు అల్లూరు తహశీల్దార్ శ్రీరామకృష్ణకు భూములు కొనుగోలు చేసిన రిజిష్టర్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ తన స్వగ్రామంలో పేద ప్రజలకు సొంత ఇల్లును కల్పించేందుకు జగనన్న కాలనీలకు భూమి అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, వైసిపి నాయకులు బీద రమేష్, సర్పంచ్ రంజిత్‌కుమార్, కోడూరు సాధక్‌రెడ్డి, అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యంపీపీకి అవమానం అంటూ దుష్ప్రచారం



**రాపూరు,ఏప్రిల్24ప్రభాతవార్త** దళిత యంపీపీ రెస్ట్ రూంకి తాళం వేశారంటూ దుష్ప్రచారం చేయడం ఒక ప్రణాళిక ప్రకారం చేసిన కుట్రలోభాగంగానే జరి గిందని రాపూరు మండల వైసిపి నాయకులు తెలిపారు. సోమవారం వేపినాపి సమీపంలోని రాపూరుమాజీ ఏయంసీ ఛైర్మన్ పాపకన్ను మదురెడ్డి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూవెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్,వెంకటగిరి నియోజకవర్గం సమ న్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి మీద బురద జల్లేందుకే ఇటువంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారని వారుఆరోపించారు. రాంకుమార్ రెడ్డి తల్లితండ్రులైన మాజీ ముఖ్యమంత్రి దివంగత నేదురుమల్లి జనార్దర్ రెడ్డి, మాజీరాష్ట్ర మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మీలకు ముక్కుసూటిగా వుండటమే తెలుసునన్నారు. వారి లక్షణాలే కుమారునిగారాంకుమార్ రెడ్డికి వున్నాయన్నారు. అలా కాకుండా మహిళలను అవమానించడం వారికి తెలియదన్నారు. వైసిపిపై బురదజల్లేందుకే దళిత యంపిపి రెస్ట్ రూంకి తాళం అంటూ చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. తెగచర్లమాజీ సర్పంచ్ బోద్దు మదుసూధన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలే అడ్డం పెట్టుకోని రాజకీయం చేయడం తగదని వెంకటగిరిఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డికి హితవు పలికారు. తాను 30 సంవత్సరాలుగా ఆనం రామనారాయణ రెడ్డివెంటే వున్నామని ఆయన ఇటువంటి చౌక భారు రాజకీయాలు చేయడం ఎప్పుడు చూడలేదన్నారు. రాజకీయాలలలోహూందాతనం వుండాలని పార్టీ సస్పెండ్ చెసినప్పుడు పదవికి రాజీనామా చేసి ఏ పార్టీ నుండైనా పోటీ చేసి గెలవాలేకాని దళితులను, మహిళలను అడ్డం పెట్టుకోని రాజకీయలు తగదని ఆయన ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డికిసూ చిం చారు. రాపూరు సర్పంచ్ భూపతి జయమ్మ మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురు మల్లిరాంకుమార్ రెడ్డికి మహిళలంటే ఆపారమైన గౌరవం అన్నారు. ఆయన ప్రతి సభలో గిరిజనురాలైన తనను తప్పనిసరిగా వేదికపైకి ఆహ్వానిస్తారన్నారు. గతంలో ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి సభలలో ఎప్పుడో చివరిసారిగా ఒక సారి రాపూరు సర్పంచ్ వేదికపైకి రావాలని పిలిచేవారని తెలిపారు. యంపీపీగా వున్న కె.ప్రసన్న తన రూంకి తాళం ఎవరు వేశారో యంపీపీగా ఆమె తెలుసుకోవాలని అంతే తప్ప అనవసరంగా మంచి వ్యక్తులపై ఎవరికో రాజకీయలాభం కోసం ఇతరులపై విమర్శలు చేయడం సరికాదని తెలిపారు. జెసిఎస్ కన్వీనర్ దందోలు నారాయణ రెడ్డిమాట్లాడుతూ యంపీపీ రెస్ట్ రూంకి తాళం వెయమని నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి చెప్పలేదని ఆయనురాజకీయంగా దెబ్బతీసెందుకే పార్టీ నుండి సస్పెండ్ కాబడిన ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకుఆయన అనుచరులు ఈ విధంగా కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. అలాగే ఆదివారం రాత్రి ఎవరో టేకు వ్యాపారిటెకు రవాణా చేస్తుంటే ఎమ్మెల్యే తాను అక్రమ రవాణా చేయిస్తున్నానంటూ తనపై వారికి అనుకూలమైన మీడియాతోపాటు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేశారన్నారు. తాను అక్రమ రవాణకు పాల్పడలేదని తాను పవిత్రమైనపెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రమాణం చేసేందుకు సిద్దమని, తాను అక్రమ రవాణాచేస్తున్నట్లు వారు ప్రమాణం చేస్తారా అని ఆయన సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో సినియర్ వైసిపి నాయకులుమాజీ ఏయంసీ ఛైర్మన్ పాపకన్ను మధుసూధన్ రెడ్డి,నెల్లూరు రవీంద్రారెడ్డి, బత్తినపట్టాబి రామిరెడ్డి, రాపూరు,చెర్లోపల్లి,కంబాలపల్లి, నెల్లేపల్లి గ్రామ సర్పంచ్ లు,కంభలపల్లి,గిలకపాడు యంపీటీసిలు, పెద్ద ఎత్తున వివిద గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీవితపును సత్కరించిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు,ఏప్రిల్24 ప్రభాతవార్త-విద్య** మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహమణ్యంను సోమవారం నగరంలోని ఆయన నివాసంలో తూర్పుఉపాధ్యాయ ఎమె ల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పర్వతరెడ్డి మాట్లాడుతు సుధీర్ఘకాలం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా విదులు నిర్వహించిన విఠపును కలుసుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. తూర్పు రాయలసీయ పరిధిలో ఉపాధ్యాయులు, పాఠశాలల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కాల సాధనకోసం చేపట్టాల్సిన విధానాలు చర్చించటం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలోని మాజీ ఎమ్మెల్సీతోపాటూ జిల్లాలోని పెద్దల సలహాలను తీసుకుని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తనవంతు కృసిచేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి విఠపును అరుదైన మెక్కను అందించి సత్కరించారు. అలాగే కలియుగదైవం శ్రీ వెంకటేశ్వరుని ప్రతిమను భహూకరించారు. ఈ కార్యక్రమంమలో ఎమ్మెల్సీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం కార్యకర్తలు సాంకేతికతను వినియోగించుకోవాలి



**కందుకూరు,ఏప్రిల్24,ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,నాయకులు ప్రజల్లోకి పార్టీ కార్యక్రమాలు తీసుకుని వెళ్లేలా సాంకేతికతను వినియోగంచుకునే అవసరం ఉందని టిడిపి ఇన్‌చార్జి ఇంటూరినాగేశ్వరరావు అన్నారు.ఇందుకోసం యాప్‌లు,ఫేస్‌బుక్‌లు వినియోగించుకోవాలని కోరారు.సోమవారం టిడిపి కార్యాలయంలో ఐటిడిపి ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ట్రైనింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు ప్రజల వద్దకు వెళ్లేందుకు ఐటిడిపి నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు.కొత్త టెక్నాలజీని ఏర్పాటు చేసుకుని తదు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ప్రస్తుతం హౌస్ మ్యాపింగ్ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు.రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌టిఎస్ ట్రైనర్ గొట్టిపాటి మనోరమ,పార్లమెంట్ ఐటిడిపి కోఆర్డినేటర్ షేక్.రసూల్,కార్తీకి, వివిధ మండల పార్టీ అధ్యక్షులు,స్థానిక నేతలు,ఐటిడిపి కోఆర్బినేటర్ షేక్.మున్నా,క్లస్టర్, భూత్ ఇంచార్జి లు,కన్వీనర్లు హాజరైయ్యారు.

## గృహసారధులు క్రియాశీలత అమోఘం



**కందుకూరు,ఏప్రిల్24,ప్రభాతవార్త** ప్రతి గడప సందర్శన దేశ చరిత్రలోనే ప్రథమమని శాసనసభ్యుడు మా నుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు.మెగాపీపుల్స్ సర్వే గృహసారధుల వల్లే కొనసాగుతోందని చెప్పారు. సోమ వారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడు తూ 7లక్షల మంది భాగస్వామ్యంతో ప్రజల బాగోగులు తెలు సుకునేందుకు గృహసారధులు తోడ్పడుతున్నారని చెప్పారు.సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇటువంటి కార్యక్రమా న్ని చేపట్టి ప్రతి ఒక్కరినీ ఇంటివద్దకు పంపించి వారి సమస్యలను వినడంతోపాటు అక్కడికక్కడే సమస్యకు పరిష్కారం చూపడం దేశంలో ఎక్కడా జరగడంలేదన్నారు.క ందుకూరు నియోజకవర్గంలో 78శాతం గృహాల్లో సర్వేపూర్తి అయ్యిందని చెప్పారు. గృహసారధులపట్ల ప్రజల సానుకూల దృక్పథంతో ఉన్నారని ఆయన తెలి యజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ కొందరు సెల్ఫీలు తీసుకుని ప్రచారం చేసకుంటున్నారని ఎద్దావాచేశారు.అటువంటి వారి అవగాహన లేకుండా మాట్లాడటం సబబుకాదన్నారు.రాష్ట్రంలో శాంత భద్రతలు పటిష్టంగా ఉన్నాయన్నారు.ఎవ్వరైనా నిబంధనలకు లోబడి స్వేచ్ఛగా తిరిగే హక్కుందని చెప్పారు.

## క్షయవ్యాధి గ్రస్తులకు సరుకులు పంపిణీ



**కలువాయి ఏప్రిల్ 24 ప్రభాతవార్త** మండలంలోని క్షయవాధిగ్రస్తులకు సోమవారం కలువాయిలోని ప్రాథ మిక ఆరోగ్యకేంద్రం నందు డాక్టర్ సురేంద్రబాబు ఆద్వర్యంలో సరుకులను పంపిణీ చేశారు.ప్రధానమంత్రి టిబి ముక్తాబారత్ అభియాన్ కార్యక్రమం లోభాగంగా జిల్లా కలెక్టర్,జిల్లా వైద్యాధికారులు ,జిల్లా క్షయ అది. కారుల ఆదేశాల మేరకు సుమారు 10 మందికి పైగా వ్యాధి గ్రస్తులకు వంట నూనె ,రాగిపిం డి, గోదమ పిండి,వెండి కర్జూరం,ద్రాక్ష,పచ్చిశనగపప్పు,పచ్చనగబేడలు వంటి పదార్ధాలను అందించడం జరిగిందని డాక్టర్ సురేంద్రబాబు తెలిపారు.వ్యాధి గ్రస్తులకు వ్యాధి నివారణ చర్యలు తరువాత వారి వద్దకే వైద్యసిబ్బంది నిర్ధా రణ చేసి తగిన సూచనలు సలహాలు అందిస్తారాని అన్నారు.మండలంలో క్షయవ్యాధి గ్రస్తుల నిర్మూలన దిశగా సిబ్బంది అహర్నిశలు పనిచేస్తామని సురేంద్రబాబు తెలిపారు.ఈకార్యక్రమంలో డాక్టర్ రామకుమారి, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎం.హెచ్ ఓకు ప్రత్యేక సౌకర్యాలు ఎందుకు?



**నెల్లూరు కార్పొరేషన్,ఏప్రిల్24,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో సోమవారం మేయర్ ఆధ్యక్షతనజరిగిన సర్వసభ్య సమావేశంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఆ ఎం.హెచ్.ఓకు మాత్రమే ప్రత్యేక సౌకర్యాలు ఎందుకు ఇవ్వాలని అజెండాలో 12అంశమును ఉద్దేశించిమాట్లాడి ప్రశ్నించారు.నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేసే పెద్దపెద్ద అధికారులందరూ బ్యాటరీ వాహనాలు వాడితే ఎంహెచ్‌ఓ మాత్రం 4లక్షల 41వేల రూపాయలతో ప్రత్యేక వాహనం ఎందుకని ఘాటుగా విమర్శించారు.ప్రభుత్వం కార్పొరేషన్‌కు బ్యాటరీ వామనాలు ఇచ్చారని,అవి పూర్తిగా చార్జ్ చేస్తే కేవలం 70కిలో మీటర్లుఫ్రీగా తిరుగుతాయని వివరించారు.కానీ ఎం.హెచ్.ఓ వాహనానికి మాత్రం నెలకు 36,750రూ ఖర్చు భరించేపరిస్థితి లేదని చెప్పారు.ఆయన కార్పొరేషన్‌కు అంత ప్రత్యేకమైన పనులు ఏమి చేస్తున్నారో తెలపాలని మున్సిపల్‌కమిషనర్‌ను,మేయర్ డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ప్రశ్నించారు.ప్రజల ద్వారా వసూలు చేసిన కార్పొరేషన్ జనరల్ ఫండ్ నిధులు నుంచి ఖర్చు చేయడానికి నేను ఒప్పుకోనని,ఈ అంశానికి నే ను పూర్తి వ్యతిరేకిస్తున్నానని బహిరంగంగా ప్రకటించారు.మరో సీనియర్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ హెల్త్‌ఆఫీసర్ ఎప్పటి నుండో ఈ నెల్లూరు కార్పొరేషన్‌ని పట్టుకుని వేలాడుతున్నాడని,ఈయన వెనకాల ఎవరు వున్నారో తెలియడంలేదని విమర్శించారు.ఆయన బ్రతికిఉన్న వారిని మరణ ధృవీకరణ పత్రం ఇచ్చిన ఘనుడన్నారు.హెల్త్ సెక్షన్‌లో ఏసీబీ వారు కూడా దాడులు చేశారని,సస్పెండ్ అయినా మళ్ళీ,మళ్ళీ కార్పొరేషన్‌కే హెల్త్ ఆఫీసర్‌గా వస్తున్నారనితెలి పారు. ఈయన ఒక డాక్టర్ అని,ఆ డాక్టర్ వృత్తిని చేయకుండా హెల్త్ ఆఫీసర్‌గానే ఎప్పుడూవస్తుంటారని విమర్శించారు.ఇక్కడకు ఎందుకు వస్తున్నారో,ఏమిచేయడానికి వచ్చాడో తెలియడంలేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## లోకోస్ యాప్‌ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి




**కావలి రూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త** లోకోస్ యాప్‌ను తెలుసుకొని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఈ యాప్ ద్వారా ఎంతో ప్రయోజనం పొందవచ్చునని వెలుగు సమాఖ్య కావలి ఏరియా కోఆర్డినేటర్ మధుసూదన్‌రావు తెలిపారు. కావలి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని మండల సమాఖ్య కార్యాలయంలో ఈ నెల 24,25,26 తేదిలలో కావలి ఏరియా ఐదు మండలాల సమైఖ్య సిబ్బందికి సోమవారం లోకోస్ యాప్ పుస్తక నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కావలి ఏరియా కోఆర్డినేటర్ మధుసూదన్‌రావు ఈ యాప్‌పై తగిన సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈ యాప్ 2002 నుంచి పుస్తక నిర్వహణ ఒకే విధంగా సర్వర్‌లో చేర్చుకోవాలని తెలిపారు. భారతదేశం మొత్తం ఈ యాప్‌ను ఉపయోగించుకోవడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా తరగతులకు ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్‌లుగా (టివోటిఎస్) ఎపియంలు కాంతారావు, చిన్నయ్య, మోహన్‌రావు, హరి, వెంకట రమణమ్మ, మస్తాన్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ ఆఫీసర్‌సేవలు ప్రశంసనీయము



**వలేటివారిపాలెం మార్చి 24, ప్రభాతవార్త** ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ నలదలపూరు బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ నాగేంద్ర సేవలు ప్రశంసనీయమని రైతు సంఘం సీనియర్ నేత పొన్నగంటి రామయ్య అన్నారు.గత కొంతకాలంగా నలదలపూరు బ్రాంచ్‌లో నాగేంద్ర క్షేత్రాధికారిగా పని చేస్తున్నారు.విధి నిర్వహణలో ఆయన ఖాతాదారుల సేవలో మమేకమయ్యేవారు.దీంతో ఆయన ఖాతాదారుల మన్ననలు పొందారు. ఈ నేపద్యంలో ఆయన బ్యాంక్ మేనేజర్‌గా పదోన్నతి పొందారు.మార్కాపురం సమీపంలోని అమానిగుడిపాడు బ్రాంచ్‌కి బదిలీ చేశారు.ఈ నేపద్యంలో పలువురు ఖాతాదారులు ఆయనకు సోమవారం బ్యాంకు ఆవరణలో సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో రైతునేత పొన్నగంటి రామయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఫీల్డ్ ఆఫీసర్ నాగేంద్ర విధి నిర్వహణలో చిత్తశుద్ది అంకితభావంతో పనిచేసేవారన్నారు.పదోన్నతి పొందిన నేపద్యంలో, ఇంతకంటే మెరుగైన, మేలైన పద్దతిలో రైతులకు సేవలందించాలని రామయ్యతోపాటు పలువురు సూచించారు.ఈ కార్యక్రమంలో రైతునాయకులు నేలపాటి శ్రీహరి, మన్నం శ్రీనివాసులుతోపాటు పలువురు రైతులతోపాటు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.